WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:44
శుక్రవారం,
18.10.2024


## మూసీ సుందరీకరణకు కూల్చివేతలు అవసరమా..?

- నదిలో కెమికల్స్ కలవకుండా చూడాలి
- మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు
- పేదల ఇళ్లు కూల్చొద్దన్నదే మా డిమాండ్
- సీఎం రేవంత్ సవాల్‌కు ఈటల కౌంటర్..



**వారధి, స్టేట్ బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. గురువారం ఈటల ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడారు. మూసీ నదిని ప్రక్షాళన చేయడాన్ని తామేం తప్పుబట్టడం లేదని.. తాము కూడా చేయాలనే కోరుకుంటున్నామని అన్నారు. మూసీలోకి కెమికల్ నీళ్లు

2 లో



2 లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

తెలుగు రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్పు.. వాతావరణ శాఖ హెచ్చరిక




# రండి.. చూసుకుందాం..

## కేసీఆర్ నియోజకవర్గానికైనా వస్తా

- దమ్ముంటే రచ్చబండపై కూర్చొని చర్చిద్దాం
- నేను సెక్యూరిటీ లేకుండా వస్తా.. మీరు రెడీనా
- మూసీలో ఉన్న మురికి కంటే మీ మెదళ్లలో ఎక్కువ విషం
- బందిపోటు దొంగల్లా అడ్డుపడుతున్నారు
- మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవం
- రూ.141 కోట్లు కేటాయిస్తే 1.50 లక్షల కోట్లంటారా..?
- ఈటల, హరీష్, కేటీఆర్ 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి
- అలా అయితే నేను ప్రాజెక్టును విరమించుకుంటా
- ప్రతిపక్షాలపై సీఎం రేవంత్ ఆగ్రహం

**వారధి, స్టేట్ బ్యూరో:**
ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవనమని చెప్పారు. కొందరు దుబాయ్ వెళ్లి హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్నట్లు తాము మూసీ బ్యూటిఫికేషన్ చేయడం లేదన్నారు. గురువారం నాడు సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టు లక్ష్యం నది ఒడ్డున నివసించే వారి జీవితాలను మెరుగుపరచడమేనని అన్నారు. దాదాపు 300 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న మూసీ నదికి ఎంతో చారిత్రక, భౌగోళిక ప్రాముఖ్యత ఉందన్నారు. మూసీ పునరుజ్జీవం కోసం తాము ప్రయత్నిస్తుంటే కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికి నింపుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



**సెక్యూరిటీ లేకుండా వస్తా.. మీరు రెడీనా..?**
మూసీ నది ఒడ్డున దుర్గంధంలో నివసించేవారికి మెరుగైన జీవితాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మల్లన్న సాగర్, వేములఘాట్‌ల వంటి గత ఉదంతాల మాదిరిగా మూసీ ప్రాజెక్టులో ప్రజలను బలవంతంగా బయటకు పంపడం లేదా నిర్వాసితులను ఖాళీ చేయడానికి పోలీసులను ఉపయోగించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి తాము ఖాళీ చేయించడం లేదని అన్నారు. "ఏటిగడ్డ కిష్టాపూర్, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్,

2 లో



మరో ఉద్యమానికి

## సిద్ధం కండి

- మాదిగ ఉపకులాలకు మందకృష్ణ పిలుపు
- ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం మాట తప్పింది
- ప్రజలను నమ్మించడంలో సీఎంఘనుడు
- కాంగ్రెస్ సర్కారుపై సంచలన విమర్శలు

2 లో

# రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ

- సర్కారుకు నివేదిక అందించిన సీసీఎల్ఏ
- కొత్తగా 10వేలకు పైగా పోస్టులు
- ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు
- ఆర్ఓఆర్ యాక్ట్‌తో పాటే ఆమోదం
- గతంలో పూర్తిగా రద్దు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- మళ్లీ అధ్యయనం చేయాలని ప్రభుత్వం సూచన



**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత గ్రామ రెవెన్యూ అధికారులను (వీఆర్ఓ) వివిధ ప్రభుత్వ శాఖాల్లోకి బదిలీ చేసేశారు. అయితే ఈసారి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించే దిశగా చర్యలు ముమ్మరం చేస్తోంది. దీనిపై అధ్యయనం చేయాలని గతంలోనే భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు సూచలను చేసింది. దీనిపై అధ్యయనం చేసిన సీసీఎల్ఏ ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో పేర్కొన్న ప్రతిపాదనలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే గ్రామీణ స్థాయి రెవెన్యూ యంత్రాంగం ఎంపికపై మళ్లీ ఒకసారి రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వం తాజాగా సీసీఎల్ఏకు సూచించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సీసీఎల్ఏకు లెటర్ రాశారు. అయితే సీసీఎల్ఏ ముందుగా ఇచ్చిన రిపోర్టులో గతంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో, ప్రతి ఇంటికి ఒక వీఆర్ఏ పనిచేసేవారని చెప్పింది. మొత్తంగా వీరు 25,750 మంది

2 లో



2 లో

## హరియాణా సీఎంగా సైనీ ప్రమాణ స్వీకారం

- సీఎంతో పాటు 13 మంది మంత్రులు
- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు



## బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ముగ్గురు యువకుల దుర్మరణం
- వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం
- యువకుల సొంత గ్రామంలో విషాద ఛాయలు

**వారధి న్యూస్, వికారాబాద్:**
వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పూడూరు గేట్ వద్ద ఆర్టీసీ బస్సు - బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. చంగముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి కర్ణాటక సేడం వెళుతున్న టిఎస్ 34 జడ్ 0020 నెంబరు ఆర్టీసీ బస్సు పూడూరు స్టేజి వద్దకు రాగానే బైక్‌ను ఢీకొట్టింది. పూడూరు మండల మేడికొండ గ్రామానికి చెందిన యువకులు స్ప్లెండర్ బైక్‌పై మన్నెగూడ వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన నవీన్ కుమార్ (21) అదే గ్రామానికి చెందిన

2 లో

# పైన జుమ్లా.. కింద హౌలా

- సీఎం, పీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- ఢిల్లీకి కప్పం కట్టి పదవి కాపాడుకుంటున్న రేవంత్
- పెద్ద పెద్ద వాళ్లతోనే కొట్లాడాం.. రేవంత్ లెక్క కాదు
- ప్రస్తుతం గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నాం
- ప్రతి ఒక్కరూ సర్కారుకు ఎదురొడ్డి పోరాడాలి
- బీఆర్ఎస్‌వీ నేతలకు కేటీఆర్ సూచన



**వారధి, స్టేట్ బ్యూరో:**
ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో గురువారం నాడు బీఆర్ఎస్వీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పైన జుమ్లా పీఎం.. కింద హౌలా సీఎం ఉన్నారంటూ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అనేక మంది విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దిందన్నారు. పార్టీ పెట్టిన తరువాత తొలిసారి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్న కేటీఆర్.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదురొడ్డి నిలబడతామన్నారు. ఢిల్లీకి కప్పం కట్టి పదవిని కాపాడుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డితోనే కొట్లాడామని.. రేవంత్ రెడ్డి ఒక లెక్క కాదన్నారు. కానీ, రేవంత్ రెడ్డితో కొట్లాడాలంటే మనసు ఒప్పడం లేదన్నారు. గుంపు మేస్త్రీ అంటే నిర్మాణాలు చేపడుతారని.. కూలగొట్టేవారు మేస్త్రీ కాదన్నారు. దేశంలో జోనల్ వ్యవస్థ ద్వారా 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు దక్కేలా కేసీఆర్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న గురుకుల పాఠశాలలు దేశంలో ఎక్కడా లేవన్నారు.

**ఆటో డ్రైవర్ల పోరాటానికి మద్దతు**
రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా ప్రజలు తెలంగాణ భవన్‌కు వస్తున్నారని కేటీఆర్ అన్నారు. 12 వేల మంది ఆశా వర్కర్లతో భారీ సభ నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ ఇచ్చిన జీవో 55ను రద్దు చేసి జీవో 29 తీసుకువచ్చారని విమర్శించారు. జీవో 29వలన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. నవంబర్ 5వ తేదీన జరుగనున్న ఆటో డ్రైవర్ల ధర్నాకు మద్దతు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు. రేవంత్ రెడ్డి పరిపాలనలో బాధపడని వారు లేరన్నారు. సిద్ధిపేటలో ఒకే ఇంట్లో నలుగురికి మెడికల్ సీట్లు వచ్చాయని గుర్తు చేసిన కేటీఆర్.. హరీష్ రావు కుట్రతోనే ఆ నలుగురికి మెడికల్ సీట్లు వచ్చాయని రేవంత్ అనుకుంటారని ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే..**
ఢిల్లీకి వెళ్లడంలో సీఎం రేవంత్ రెడ్డి సిల్వర్ జూబ్లీ కొట్టారంటూ కేటీఆర్ సెటైర్లు

2 లో



## గ్రూప్1 మెయిన్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు..

- కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి సమీక్ష
- పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు
- ఎక్కడా చిన్న గొడవ జరగొద్దని వార్నింగ్
- గ్రూప్-1 మెయిన్స్ రీ షెడ్యూల్‌కు అభ్యర్థుల డిమాండ్
- జీవో 29 సవరించాలని ఆందోళనలు

**వారధి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో ప్రస్తుతం గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు చర్చనీయాంశంగా మారాయి. గత కొంత కాలంగా ఈ వ్యవహారం సీరియల్ ఎపిసోడ్‌లా సాగుతూనే ఉంది. అయితే దీనికి ముగింపు పలికేందుకు సర్కారు నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో పేపర్ లీక్ అయిన నాటి నుంచి ఇప్పటికే పలు మార్లు గ్రూప్1 రద్దు అయిన సంగతి

2 లో

## మూసీ సుందరీకరణకు కూల్చివేతలు అవసరమా..?

**మొదటిపేజీ తరువాయి**

రాకుండా చూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇప్పుడున్న టెక్నాలజీని వాడి మూసీ నీటిని మంచినీటి మార్చాలని విజ్ఞప్తి చేశారు. అసలు మూసీ సుందరీకరణకు, మూసీ పరివాహక ప్రాంతాల ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని మీరు.. ఇచ్చిన హామీలు అమలు చేయలేని మీరు రూ.లక్షా 50 వేల కోట్లు పెట్టి మూసీని అభివృద్ధి చేస్తారా? అని ఈటల రాజేందర్ విమర్శించారు.
మురికినీటికి పరిష్కారం చూపిస్తే ఇళ్లను కూల్చేయాల్సిన పరిస్థితి ఉండదని అన్నారు. ఇదిలా ఉండగా.. అంతుకుముందు మూసీ నదిపై మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ఈటల రాజేందర్‌కు సవాల్ చేశారు. మూసీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న కేటీఆర్, హరీష్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లు మూసీ పరివాహక ప్రాంతాల్లో మూడు నెలలు నివాసం ఉండాలని సూచించారు. అక్కడి పరిస్థితిని అనుభవించాలని చెప్పారు. మూడు నెలలు మీరు అక్కడ ఉండగలిగితే ప్రాజెక్టును ఆపేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు స్పందించిన ఈటల రాజేందర్ పై వ్యాఖ్యలు చేశారు.

## రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ

**మొదటిపేజీ తరువాయి**

ఉండేవారని చెప్పింది. వీళ్లలో వీఆర్‌ఓలు 5,195 మంది ఉండగా.. వీళ్లలో ఎక్కువగా డిగ్రీ, ఇంటర్మీడియట్ అర్హత ఉన్నట్లు తెలిపింది. ఇక వీఆర్‌ఏలు 20,555 మంది ఉండగా.. వీళ్లలో డిగ్రీ అర్హత కలిగి ఉన్నవారు 3680 మంది ఉన్నారని.. ఇంటర్మీడియట్ వరకు చదివిన వాళ్లు 2761, పదో తరగతి వరకు చదివిన వారు 10,347 మంది ఉన్నట్లు వివరించింది. ఇకనుంచి గ్రామస్థాయిలో నియమించే రెవెన్యూ సిబ్బందికి జేఆర్‌వో అంటే జూనియర్ రెవెన్యూ ఆఫీసర్ లేదా గ్రామ రెవెన్యూ కార్యదర్శి అనే పేర్లు పెట్టాలని ప్రతిపాదనలు చేసింది.

**10వేలకు పైగా పోస్టులు..**

తెలంగాణవ్యాప్తంగా 10,954 రెవెన్యూ గ్రామాలకు సిబ్బందిని నియమించాల్సి ఉంది. కాబట్టి వాళ్లని ఎంపిక చేయాల్సిన విధానం, అర్హతలు, వేతనాల చెల్లింపులు వంటి అంశాలను సీసీఎల్ఏ రెండోసారి సేకరించనుంది. దీంతో ఈ నివేదిక ఇప్పుడు కీలకంగా మారింది. ఈ క్రమంలోనే ఎంతమంది సిబ్బందిని తీసుకోవాలి, పాతవారిని తీసుకుంటే ఏ ప్రాతిపదికన తీసుకోవాలి అనేదానిపై రెవెన్యూశాఖ కసరత్తులు చేస్తోంది. గతంలో తొలగించిన వీఆర్‌వో, వీఆర్‌ఏల నుంచి దాదాపు 5 వేల మందిని తీసుకోవాలని.. అలాగే కొత్తగా మరో 5 వేల మందిని నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన వాళ్లలో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు అర్హతలు ఉన్నవారినే తిరిగి ఎంపిక చేయాలని రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే గ్రామస్థాయిలో పనిచేసే రెవెన్యూ ఉద్యోగులకు వివిధ రకాల ధ్రువపత్రాల జారీ, ప్రభుత్వ భూముల సంరక్షణ బాధ్యతలు, చెరువులు, కుంటలను సంరక్షించడం, భూ సమస్యలపై క్షేత్రస్థాయి విచారణలు చేయడం, సర్వే పనులకు సహాయకులుగా ఉండటం, విపత్తులు వచ్చినప్పుడు సేవలు చేయడం లాంటి విధులకు కేటాయించాలని ముందుగా ఇచ్చిన నివేదికలో సీసీఎల్ఏ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. అంతేకాదు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం, ఎన్నికల విధులు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం లాంటి విధులు సైతం నిర్వహించాల్సిన బాధ్యతలను అప్పగించాలని సూచనలు చేసింది. అయితే రాష్ట్రప్రభుత్వం సీసీఎల్ఏను రెండోసారి నివేదిక ఇవ్వాలని కోరడంతో మరీ ఈసారి ఎలాంటి మార్పులు చేసి ప్రభుత్వానికి రిపోర్టు చేయనుందనేది కీలకంగా మారింది.

## గ్రూప్1 మెయిన్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు..

**మొదటిపేజీ తరువాయి**

తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 పోస్టులతో ఈ ఏడాది ఫిబ్రవరి 22న టీజీపీఎస్సీ మరోసారి గ్రూప్1 నోటిఫికేషన్ విడుదల చేసింది. లక్షల సంఖ్యలో అప్లికేషన్లు కూడా వచ్చాయి. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 3.02 లక్షల మంది హాజరయ్యారు. వీరిలో 31,382 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. అయితే ఈ నెల 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. అలాగే వెబ్‌సైట్‌లో మెయిన్స్ పరీక్షు అర్హత సాధించిన వారి హాల్ టికెట్లను కూడా అందుబాటులో ఉంచింది.

**వాయిదా వేయాల్సిందే..**

అయితే గ్రూప్1 మెయిన్స్ రీ షెడ్యూల్ చేయాలని పలువురు అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో మెరుపు ధర్నాకు దిగారు. జీవో 29ని సవరించి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. పరీక్షలు వాయిదా వేసుకుంటూ వెళ్తే.. ఉద్యోగాలు రావడం కష్టమని కొంత మంది అభ్యర్థులు చెబుతున్నారు. గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షలో తప్పులు ఉన్నాయని పలువురు అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. రిజర్వేషన్ల విషయంలో కొంత మంది కోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లు విచారించిన హైకోర్టు వాటిని కొట్టి వేసింది. కాగా పరీక్షలు వాయిదా వేయాలని అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఇటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను అభ్యర్థులు కలిశారు. ఇదిలా ఉండగానే ప్రభుత్వం మాత్రం పరీక్షలు నిర్వహించడానికే నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు**

సీఎస్ శాంతికుమారి గ్రూప్1 పరీక్షలపై గురువారం నాడు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, దీనికోసం 46 పరీక్షా కేంద్రాలను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు, విస్తృత స్థాయిలో సీనియర్ అధికారులతో పర్యవేక్షణను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు నేరుగా ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమిషనర్లు కూడా తగు బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారన్నారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన సంఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా ఈ పరీక్షల నిర్వహణా విధులు నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు.

**భారీ బందోబస్తు..**


అనంతరం TGPSC చైర్మన్ డాక్టర్ ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 2011 సంవత్సరం అనంతరం గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. కొన్ని సంవత్సరాల అనంతరం జరిగే ఈ పరీక్షల నిర్వహణలో ప్రతీ అంశంలోనూ అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని, ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. గ్రూప్1 జరిగే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తు తోపాటు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.

## హరియాణా సీఎంగా సైనీ ప్రమాణ స్వీకారం

**సీఎంతో పాటు 13 మంది మంత్రులు**
**ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు**

**వారధి న్యూస్, ఛండీగఢ్:**
హర్యానాలో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పంచకులలో రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.
నాయబ్ సింగ్ సైనీతో పాటు 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం సైనీ, మంత్రులుగా ప్రమాణ చేసిన వారితో కలిసి ప్రధాని మోదీ ఫొటో దిగారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు నాయబ్ సింగ్ సైనీ పంచకులలోని వాల్మీకి, మానస దేవీ ఆలయంలో పూజాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నాయత్వంలో గత 10 ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం సమవర్ధవంతగా పని చేసిందన్నారు. మళ్లీ అదే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మేము ప్రధానితో కలిసి పని చేసి హరియాణాను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు.





## సమాజ విలువలకు గ్రంధాలయాలు పట్టుగొమ్మలు

- జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వారధి న్యూస్, వనపర్తి:** సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు.

గురువారం వనపర్తి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు.

గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంధాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంధాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంధాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.


నూతనంగా గ్రంధాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంధాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు.

జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుద గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంధాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంధాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..


- తెలుగు రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్ప
- వాతావరణ శాఖ హెచ్చరిక



**వారధి, స్టేట్ బ్యూరో:**
రెండు తెలుగు రాష్ట్రాలను వర్షాలు వీడడం లేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజుల నుంచి ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ రోజే తీరం దాటిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా దక్షిణ కోస్తాంధ్రకు ఆనుకుని ఉన్న ఉత్తర కోస్తా తమిళనాడులో అల్పపీడనంతో పాటు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఐఎండీ తెలిపింది. సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఇది పశ్చిమ దిశగా కదులుతూ బలహీనపడి అల్పపీడనం గా మారే అవకాశం ఉందని పేర్కొంది.
ఈ నెల 22న మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని IMD ప్రకటించింది. దీని ప్రభావంతో రేపు కోనసీమ, తూ.గో., ప.గో., ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరికొన్ని జిల్లాల్లో తేలికపాటి వానలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోనూ రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## మరో ఉద్యమానికి సిద్ధం కండి

**మాదిగ ఉపకులాలకు మందకృష్ణ పిలుపు**
**ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం మాట తప్పింది**
**ప్రజలను నమ్మించడంలో సీఎంఘనుడు**
**కాంగ్రెస్ సర్కారుపై సంచలన విమర్శలు**



**వారధి, స్టేట్ బ్యూరో:**
సుమారు 30 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు, ముట్టడిలు, నిరసలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు చేస్తూ.. అరెస్టులు, లాఠీఛార్జీలకు ఓర్చుకుని చివరికి మందకృష్ణ తన లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణను ఎట్టకేలకు సాధించారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వగా.. దాన్ని రాష్ట్రాల్లో అమలు చేయటంలేదని మందకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాదిగలను నమ్మించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ మీద మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని.. మందకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన మందకృష్ణ.. ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**సీఎం మాట తప్పారు..**

దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలిరాష్ట్రం తెలంగాణే అని.. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేసిన మందకృష్ణ.. ఆ మాటను ఏమాత్రం నిలబెట్టుకోలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలులో పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని మందకృష్ణ వివరించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలకు ఏమాత్రం విలువ లేకుండా పోయిందని మందకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాటలు.. తేనే పూసిన కత్తిలా ఉంటాయన్నారు. ప్రజలను నమ్మించడంలో రేవంత్ రెడ్డి ఘనుడని.. మోసం చేయడంలో అంతకంటే ఘనుడని వివరించారు. మాదిగల పట్ల ఆయన మాటలు తేనే పూసినట్టుగా ఉంటాయన్నారు. కానీ అవి తమకు ఎంతమాత్రం తీపిని అందించవని.. చేదు, మోసంగానే ఉంటాయని మందకృష్ణ చెప్పుకొచ్చారు.

**మాదిగల పొట్ట కొడుతున్నారు..**

పరీక్షల నిర్వహణ కానీ.. అన్ని నోటిఫికేషన్లలో గానీ.. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట ఇచ్చారని.. దాన్ని కూడా ఆయన విస్మరించినట్టు మందకృష్ణ చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగల పొట్ట కొట్టిందని దుయ్యబట్టారు. తెలంగాణలో 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి.. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించారని మందకృష్ణ గుర్తు చేశారు. అయితే.. ఆగస్టు 1వ తేదీనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిందన్నారు. అయితే అంతకుముందున్న నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్.. అది అమలు చేయకుండానే నియామక పత్రాలు అందజేశారని మండిపడ్డారు. ఇది మాదిగ బిడ్డల పొట్ట కొట్టినట్టు కాదా..? అని రేవంత్ రెడ్డిని మందకృష్ణ నిలదీశారు.

## బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**మొదటిపేజీ తరువాయి**

మరో యువకుడు హర్షవర్ధన్ (15), అక్కడికక్కడే మృతి చెందగా గంగుపల్లి గ్రామానికి చెందిన మరో యువకుడు ఎం.ప్రవీణ్ (20) ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు చనుగోముల్ ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆర్టీసీ బస్సు వేగంగా రావడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. యాక్సిడెంట్ జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లి పోయాడు.

## పైన జుమ్లా.. కింద హౌలా

**మొదటిపేజీ తరువాయి**

వేశారు. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి తరంకాదన్నారు. తెలంగాణను నాశనం చేస్తుంటే బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పైన జుమ్లా పీఎం.. కింద హౌలా సీఎం ఉన్నారని.. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనంటూ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవితను అక్రమంగా ఐదు నెలల్లో జైల్లో పెట్టారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి.. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలూ ప్రత్యర్థులేనని అన్నారు. బీజేపీ డేంజర్ పార్టీ అని.. మతం పేరుతో పిల్లలను రెచ్చగొడుతోందన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయని.. అందరికీ అవకాశాలొస్తాయని కేటీఆర్ చెప్పారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఇంటిపై ఈడీ రైడ్స్ అయితే నోట్ ఎందుకు బయటపెట్టలేదని కేటీఆర్ ప్రశ్నించారు.

## రండి.. చూసుకుందాం..

**మొదటిపేజీ తరువాయి**

వేముల ఘాట్, కొండపోచమ్మ.. ఎక్కడికైనా వస్తా.. సెక్యూరిటీ లేకుండా వస్తాను. మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న మీ ప్రాంతానికి వస్తా.. మీరు కూడా రండి.. మీరు గత పదేళ్లలో ఎటువంటి దుర్మార్గం చేశారో చూపిస్తాం.. కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉన్న గజ్వేల్‌కే వస్తాను.. అక్కడే ప్రజలతో రచ్చబండ నిర్వహిద్దాం.. గతంలో మీరు ఏం చేశారు?, భవవిష్యత్తులో మేం ఏం చేయబోతున్నాం అనేది ప్రజలతో చర్చిద్దాం.. ఇందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదు'' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**బాధితులను ఆదుకునే బాధ్యత మాది..**

మూసీ నది పరివాహక ప్రాంతంలో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ప్రణాళిక రూపొందించి పునరావాసం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. నదీగర్భంలో ఉన్న 1600కు పైగా నివాసాలను డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తరలించామని.. రూ. 25 వేలు కూడా ఇచ్చామని తెలిపారు. తాము వారిపట్ల నిర్దయగా వ్యవహరించలేదని చెప్పారు. 10000 ఇళ్లు బఫర్‌జోన్‌లో ఉన్నాయని.. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను అభిప్రాయాలను తీసుకుని తాము ఇందుకు సంబంధించి ప్లాన్ చేస్తామని చెప్పారు. హైడ్రా కేవలం చెరువులపై అక్రమ కట్టడాలను కూల్చివేసిందని.. మూసీ నది వెంబడి ఉన్న ఇళ్లను కాదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో చినుకుపడితే చాలు గంటలకొద్ది ట్రాఫిక్ జామ్ అవుతోందని.. ఆ వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా? రోడ్లపైనే ఉండాలా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని ఇలాగే వదిలేసి మురికికూపంగా ఉండాలనుకుంటున్నారా? హైదరాబాద్‌ను సమాధి చేయాలనుకుంటున్నారా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బెంగళూరు, చెన్నై, దుబాయ్, వాయనాడ్‌లో వర్షాలు కురిసినప్పుడు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనేది చూస్తూనే ఉన్నామని అన్నారు. ఇందులో తమకు వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనం ఉందా? అని ప్రశ్నించారు. తనకు ఆస్తి, అధికారం అన్నీ ఉన్నాయని.. తాను పొందవలసిన స్వార్థ ప్రయోజనాలు ఏముంటుందని అన్నారు.



**ఆ ముగ్గురు 3 నెలలు అక్కడుంటారా..?**

మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చెప్పలేదా? అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రయత్నిస్తున్న తమను అడ్డుకుంటున్న కేటీఆర్, హరీష్ రావు, ఈటల 3 నెలలు మూసీ నది ఒడ్డున ఉండాలని.. వారు అక్కడ ఉంటామంటే వసతులు కూడా కల్పిస్తామని చెప్పారు. వారు 3 నెలలు అక్కడే ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆపేస్తామని చెప్పారు. ఈ టెండర్ యొక్క చట్టపరమైన ఖర్చులన్నీ తాను వ్యక్తిగతంగా భరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మూసీ పరివాహకంలోని ప్రజల కోసం ఏం చేద్దామనేది ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. వారికి ఉన్న సందేహాలు ఏమిటో కూడా చెప్పాలని అన్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం..

- **ఎస్పీ అఖిల్ మహాజన్..**

**వారధి న్యూస్, రాజన్న సిరిసిల్ల** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**
ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనలను ద్వారా మహర్షి వాల్మీకి మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ గారిని ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యాలయంలో జిల్లా పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళా హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- **ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు గురువారం ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్న నేటి సమాజంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కావడం లేదని ఫలితంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు అన్ని రంగాలలో మహిళలకు సరైన ప్రాధాన్యతలు ఇవ్వడంలో వివక్షత చూపుతున్నారని అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 33 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో కల్పించాలని అనేక సంవత్సరాలు పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేసే దానికోసం కృషి చేయడం లేదని మహిళల హక్కులను బిజెపి కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జయలక్ష్మి జాంగిర్ బి తదితరులు ఉన్నారు.



## పత్తి కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- **పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి**
- **పత్తి పంట పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలి**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారు పండించిన పత్తి పంట ను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం హాలు నందు పత్తి కొనుగోలు పై అదనపు కలెక్టర్ సీతారామారావు, సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో ముందస్తు చర్యల్లో బాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో 18 జిన్నింగ్ మిల్లులు ఉండగా 15 నోటిఫై చేశామని, తేమశాతం 8% నుండి 12% వరకు ఉండాలని అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లా లో సుమారుగా 2,18,841, (రెండు లక్షల 18వేల ఎనిమిది వందల నలభై ఒక్క ) మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 202425 సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్ వన్ కు మద్దత్తు ధర రూ 7521 /లు ,గ్రేడ్ 2 రకానికి రూ 7121/ప్రతి క్వింటాలు కు మద్దత్తు ధర నిర్ణయించడం జరిగిందన్నారు.
పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసికునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్ లైన్ లో నమోదు కాని రైతుల లిస్టు కు ఏ ఇ ఓ సర్టిఫై చేస్తే ఆన్ లైన్ ధృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ ధృవీకరణ సర్టిఫికేట్ లు జారి చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రత్తి మిల్లు వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు సంభావించకుండా ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తేలేత్త కుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, అన్ని శాఖ ల అధికారులు పత్తి రైతుల సంక్షేమం కోసం సమన్వయంతో పని చేయాలని సూచించారు. డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ సర్దార్ స్వరణ్ సింగ్ జిల్లా వ్యవసాయ చంద్రశేఖర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు జిమ్మింగ్ మిల్లు యజమానులు తదితరులు అందరూ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ది కి అర్హులైన వారు నమోదు చేసుకోవాలి"

- **జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్...**




**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన" "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన " కోసం జిల్లా పరిధిలో ఉన్న అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక భరోసా ఇస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల బ్రాంచీలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఖచ్చితంగా శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని సూచించారు.ఇప్పటికే అన్ని బ్యాంకుల కార్యక్రమానికి సంబంధించి కార్యచరణ రూపొందించామని అమలు పరచడానికై తగు ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

# రోడ్లకు, బ్రిడ్జిలకు అభివృద్ధి మహర్దశ..!

**వారధి న్యూస్, వేములవాడ** వేములవాడ నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం 15 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులు కేటాయించడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



***కోనరావుపేట మండల పరిధిలో***
పల్లిమక్త గ్రామంలో రహదారి అభివృద్ధి కోసం 1 కోటి 65 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయబడ్డాయి. కోలనూరు నుండి రామన్నపేట గ్రామం వరకు రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణానికి 1 కోటి 90 లక్షల రూపాయల నిధులు కేటాయించారు.
సుద్దాల క్రాస్ రోడ్స్ నుంచి మంగళపల్లి గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణానికి 1 కోటి 30 లక్షల రూపాయలు అందించారు. మల్కపేట గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి నుండి రామాలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి 90 లక్షలు కేటాయించారు.

***మేడిపల్లి మండల పరిధిలో***
పోరుమల్ల నుండి అయోధ్య వరకుల సీసీ రహదారి నిర్మాణానికి 2 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.
కొండాపూర్ గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో సీసీ రహదారి నిర్మాణానికి 83 లక్షల రూపాయలు కేటాయించారు.

***కథలాపూర్ మండల పరిధిలో***
దులూరు నుండి తక్కలపల్లి మహాలక్ష్మి దేవాలయానికి మధ్యలో లెవెల్ వంతెన నిర్మాణానికి 85 లక్షలు మంజూరు చేశారు.
కథలాపూర్ మండల కేంద్రంలో కోరుట్లవేములవాడ ప్రధాన రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు రహదారి నిర్మాణానికి 1 కోటి 30 లక్షల రూపాయలు కేటాయించారు.

**- చందుర్తి మండల పరిధిలో..**
సనుగుల గ్రామంలో గంగిరెద్దుల కాలనీ నుండి మాకుల ఎల్లమ్మ వరకు రహదారి అభివృద్ధి కోసం 1 కోటి రూపాయలు మంజూరు చేశారు.
మూడపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి నుండి హైస్కూల్ వరకు స్లాబ్ & కల్వర్టు నిర్మాణానికి 80 లక్షలు కేటాయించారు.

**- వేములవాడ రూరల్ మండల పరిధిలో..**
మారుపాక గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి రాజ నగర్ వరకు రహదారి అభివృద్ధి కోసం 35 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

***రుద్రంగి మండల పరిధిలో..**
రుద్రంగి మండల కేంద్రంలోని రామకృష్ణపూర్ వద్ద కల్వర్టు నిర్మాణానికి 62 లక్షలు కేటాయించారు.
రుద్రంగి అంబేద్కర్ చౌరస్తా నుండి హనుమాన్ టెంపుల్ వరకు రహదారి నిర్మాణానికి 1 కోటి 50 లక్షలు కేటాయించారు.ఈ నిధుల కేటాయింపుకు కృషిచేసిన వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## వెంకటాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

- **విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్,**
- **బడిపంతులుగా మారిన జిల్లా కలెక్టర్**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తాడూరు మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా విద్యాధికారి గోవిందరాజులు తో కలిసి తాడూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటాపూర్ గ్రామంలోని పాఠశాల తరగతి గదిని పరిశీలించి విద్యార్థులను పలకరించి పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు ఇచ్చారా అని ప్రశ్నించారు. విద్యార్థుల యొక్క గణిత సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు గణిత పరిక్రియలైన కూడికలు తీసివేతలు గుణకారం వంటి పరిక్రియలు బోర్డుపై రాసి విద్యార్థులను పరీక్షించారు. పాఠశాలలోనీ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ ని పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని తరగతులు నిర్వహించబడుతున్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...
ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాటశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని డీఈఓ ను ఆదేశించారు.

**అంతకుముందు ..........**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.
నాగర్ కర్నూల్ మండలంలోని మంతటి గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలను జిల్లా విద్యాధికారి గోవిందరాజులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నందు ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతి విద్యార్థి కి చదవడం రాయడం ప్రాథమిక గణిత కూడికలు తీసివేతలు గుణకారాలు భాగా హారాలు లాంటి విషయ పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరీక్షించారు. అనంతరం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న స్కూల్ భవనాన్ని పరిశీలించారు.



## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు

- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో భ్రూణహత్యలు నివారించి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సందర్భంగా కలెక్టర్ గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగనిర్ధారణ ప్రక్రియ నిషేద చట్టం -1994పై అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రుల్లో గర్భిణులకు పుట్టబోయేది ఆడబిడ్డా, మగబిడ్డా అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అది చట్టరీత్యా నేరమని గుర్తించాలన్నారు. ఈ విషయంలో ఆసుపత్రి యాజమాన్యాలు పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. జిల్లా వైద్య అధికారులు క్షేత్రస్థాయిలో డయాగ్నోస్టిక్ సెంటర్లను సందర్శించి నిర్దేశించిన రేట్ల ప్రకారం సేవలను అందిస్తున్నారా లేదా తెలుసుకోవాలన్నారు .ఆస్పత్రులు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, వైద్య సేవలకు వచ్చే వారికి నాణ్యమైన వైద్యం అందించాలని. సెక్స్ రేషియో ఎక్కడ తక్కువ ఉందో ఆ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అందుకు గల కారణాలను కనుకోవాలని పిసి & పిఎన్డిటి (PC&PNDT) ఆక్ట్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. జిల్లాలోని వైద్యులందరికీ గర్భస్థ లింగ నిర్ధారణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు . వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లు ప్రైవేటు ఆసుపత్రిలో ఎడల నిరంతరం వైద్య అధికారులు పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు . లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, పరీక్షలు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.



## వైభవంగా రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

- **425 మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో ఆశ్వీయుజమాసం పౌర్ణమి సందర్భంగా గురువారంనాడు శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి సామూహిక వ్రతాలు 8మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి ,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,గురువారం కావడంతో ఆలయ ఆవరణలో గల దత్తాత్రేయ స్వామికి పంచామృత విశేష అభిషేకం, ప్రత్యేక గురుదత్త పూజలు నిర్వహించారు.భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం , పూజలు,వ్రతాలు నిర్వహించడం తో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారికి సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం ,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 425మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై శ్రీనివాస చార్యులు అర్థం రవీందర్,గొల్ల రాములు,టి.మల్లేష్, యాదగిరి,రమాదేవి, శారద,నేష నారాయణ, శివ, వెణుగౌడ్, బాలస్వామి,చారి, నరసింహ గౌడ్, సాయిభక్తులు,నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రయాణికులను తరలించడంలో 2వ స్థానం

- **డిపో మేనేజర్ యాదయ్య**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** పై అధికారుల ఆదేశాల మేరకు దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 1 నుండి 16 వరకు దసరా చాలెంజ్ చేపట్టడం జరిగిందని ఇందులో అత్యధిక మంది చేరవేతలో మరియు కిలోమీటర్కు అధిక ఆదాయాన్ని తీసుకు రావడంలో నాగర్ కర్నూలు డిపో రాష్ట్రం లో రెండవ స్థానంలో ఉందని డిపో మేనేజర్ యాదయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16 రోజులపాటు డిపో లోని బస్సులు ఐదు లక్షల ఆరు కిలోమీటర్లు ప్రయాణం చేయడం జరిగిందని ఇందులో తొమ్మిది లక్షల ఎనిమిది వేల మంది ప్రయాణికులను వారి గ్రామాలకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ పీకే 69.91 ఓఆర్ 119.07 రావడం జరిగిందని ఈ రెండింటిలో డిపో రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రతి బస్సు ప్రతిరోజు 411 కిలోమీటర్ల మేర ప్రయాణించడం జరిగిందని ఇందుకుగాను సుమారుగా 28732 ఆదాయం తీసుకురావడం జరిగిందని తెలిపారు.

## ఈనెల 31లోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ ను అందించాలి

- **నిర్లక్ష్యం వహించే మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటాం**
- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ఖరీఫ్ 2023 24 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ ను(సీఎంఆర్) ఈనెల 31 లోగా అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావు తో కలిసి సివిల్ సప్లైస్ అధికారులు, రైస్ మిల్లర్లతో ఖరీఫ్(2023 24 ) కి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 31వ తేదీ లోగా పెండింగ్ లో వున్న సీఎంఆర్ బియ్యాన్ని అందించకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, తాహసిల్దార్లతో మిల్లులను తనిఖీ చేయించి బ్లాక్ లిస్ట్ లో ఉంచుతామని కలెక్టర్ హెచ్చరించారు.
2023 ఖరీఫ్ కు సంబంధించిన 73136.680 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలోని 84 రైస్ మిల్లులు అందించగా రైస్ మిల్లులకు పంపిణీ చేసిన వడ్లను 49246.930 మెట్రిక్ టన్నుల బియంగా మార్చి ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా ఇప్పటి వరకు 28886.094 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్ సి ఐ కి అందించడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న 20360.835 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈనెల 31వ తేదీలోగా ఎఫ్సిఐకి సియంఆర్ అందించాలని కలెక్టర్ మిల్లర్లకు ఆదేశించారు. సీఎంఆర్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అలసత్వం వహించే మిల్లులను తనిఖీ చేసి బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనివాస్, డియం సివిల్ సప్లై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





# జిల్లాలో 87 కొత్త పోలింగ్ కేంద్రాలు

- జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, నవంబర్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం, డ్రాఫ్ట్ రోల్ ప్రచురణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై గురువారం కలెక్టరేట్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సీతారామారావు, తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈ నెల 29 నుండి వచ్చే నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబరు 24న మార్పులు తొలగింపులు దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 11, అచ్చంపేట నియోజకవర్గంలో 61, కొల్లాపూర్ నియోజకవర్గంలో 15 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 793 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన 87 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం మూడు నియోజకవర్గల పరిధిలో 880 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, http://voters.eci.gov.in ఆన్లైన్ ద్వారా అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. లెవెల్ అధికారికి అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాల్లో పేరు నమోదు చేసుకునే విధంగా చూడాలని, ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్లు, దివ్యాంగులందరూ ఓటరుగా నమోదయ్యేలా ఓటు విలువ గురించి, రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల వద్ద, పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలని, పాత ఓటర్ కార్డు కలిగి ఉన్న వారు కూడా మరొకసారి తమ పేరును జాబితాలో సరి చేసుకోవాలన్నారు. మార్పులు, చేర్పులు, సవరణలు ఉంటే వెంటనే ఫారం 8లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో కొత్తగా వచ్చిన వారిని, అర్హత ఉండి ఓటర్‌గా నమోదు చేసుకోని వారిని గుర్తించి ఓటర్ కార్డు కొరకు పేర్లను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నవంబర్ 9వ, 10వ తేదీల్లో రెండు రోజుల పాటు అర్హత ఉన్న వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని, వారి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో, ఎన్నికల సెక్షన్ విభాగం సూపరింటెండెంట్ రవికుమార్ ఎలక్షన్ డిటి రఘు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలపై విద్యాధికారుల మొండి వైఖరి వీడాలి

- స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్.అధ్యక్షులు నరేష్ రాథోడ్ డిమాండ్



**వారధి న్యూస్, షాద్ నగర్:** ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) అధ్యక్షులు నరేష్ రాథోడ్ షాద్ నగర్‌లో విద్యార్థుల సమస్యలను ఉద్ఘాటించారు. ఆయన ప్రభుత్వ కళాశాలలపై ఉన్న అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాలుగు నెలలు గడిచినా, విద్యార్థులకు రూల్ నంబర్స్ ఇంకా పాఠ్యపుస్తకాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదనంగా, ఈ సంవత్సరం విద్యార్థుల ఫీజులు 500 రూపాయల మేర పెరగడం సరికాదని, ఇది విద్యార్థులపై ఆర్థిక భారం పెంచుతుందని అన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ వంటి గ్రూపులలో విద్యార్థులు ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, ఎగ్జామ్ ఫీజుల రూపంలో ఎక్కువ మొత్తంలో చెల్లింపులు చేయడం అన్యాయమని చెప్పారు. ఇదిలా ఉండగా, గత సంవత్సరం అప్లై చేసిన స్కాలర్షిప్‌లు ఇప్పటికీ విద్యార్థులకు విడుదల కాలేదని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే, ఎమ్మెల్యేల కార్యాలయాలపై నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




# సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంటును సందర్శించిన ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ డాక్టర్ నీరజ ప్రభాకర్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** నవాబ్ పేట మండలం పోమల్ గ్రామంలో పాలమూరు రైతు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ డాక్టర్ బి నీరజ ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో.. మాట్లాడుతూ అధిక మార్కెట్ రేటు పొందాలంటే గుజ్జు రంగు మారకుండా ఉండేందుకు కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంటూ సీతాఫలం మొక్కల్ని ఏర్పాటు చేసేందుకు సూచనలు ఇచ్చారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మరిన్ని ప్రయోగాలు చేసి ఈ ప్రాసెసింగ్ ఉత్పత్తులు ఎక్కువ మార్కెట్ ధర పొందేందుకు అవసరమైన పరిశోధనలు చేపట్టాలని శాస్త్రవేత్తలను ఆదేశించారు. వర్సిటీ అధికారి డాక్టర్ ఎం. రాజశేఖర్ డాక్టర్ పిడిగం సైదయ్య, పాలమూరు రైతు డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ,సొసైటీ మెంబర్లు రామ్మోహన్ రెడ్డి ,రాములు ,శ్రీరాం అంజనేయులు, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిగే గజేందర్ గౌడ్ , నవపేట మండల బికెఎస్ ఉపాధ్యక్షులు రఘు నందన్ రెడ్డి ,పోమాల్ అధ్యక్షులు హర గణపతి, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయండి

- అధికారులు తమ శాఖలకు సంబంధించిన మౌలిక వసతులను గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నాగర్ కర్నూల్ జిల్లాలోని విద్యా, వైద్యా, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు మౌలిక సదుపాయాల కల్పనకు వివరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మౌలిక వసతుల పై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లాలోని వివిధ శాఖలలో ప్రాథమిక స్థాయిలో కావాల్సిన మౌలిక వసతులను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.జిల్లాలోని, విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, ఆరోగ్యశాఖ, తమకు కావలసిన ప్రాథమిక సదుపాయాలను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అధికారులు తనకు అందించాలని తెలిపారు. సంక్షేమ శాఖలు తమ నిర్వహణలో ఉన్న హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో గల మౌలిక సదుపాయాలైన త్రాగునీరు టాయిలెట్లు, క్రీడా వసతులు, ప్రహరీ గోడలు, విద్యార్థులకు కావాల్సిన కనీస సదుపాయాలను గుర్తించాలని సూచించారు. విద్యాశాఖలో గల కనీస అవసరాలు అయినా ఆర్ఓ ప్లాంట్, తరగతి గదులు, మరుగుదొడ్లు ,వంట గదులు లాంటివి గుర్తించి సరైన ప్రణాళికలతో వాటికి అగు ఖర్చును తదితర అంశాలను పొందుపరచాలని సూచించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పిహెచ్సిలలో కావలసిన కనీస సదుపాయాలను గుర్తించి, వాటికి కావలసిన నిధులను రూపొందించి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ వారి శాఖలకు సంబంధించిన ప్రాథమిక కనీస అవసరాలను గుర్తించాలని సూచించారు. మౌలిక వసతులకు సంబంధించి రేపటిలోగా తమ శాఖల యొక్క పూర్తి సమగ్ర నివేదికను అందించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన మంత్రుల ద్వారా ఆ శాఖలకు సంబంధించిన మౌలిక వసతులను పూర్తి చేయడానికి కావలసిన నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధుల ద్వారా ఆయా శాఖల కనీస అవసరాలు మౌలిక సదుపాయాలను కల్పించడానికి వీలవుతుందని, సి ఎస్ ఆర్ నియమ నిబంధనల ప్రకారం ఆయా శాఖలకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనకై నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# తారు రోడ్లుగా మారనున్న పంచాయితీ రోడ్లు

- 7 రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** జడ్చర్ల నియోజకవర్గంలోని పంచాయితీరాజ్ శాఖకు చెందిన ఏడు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ప్రస్తతం మట్టి, కంకర రోడ్లుగా ఉన్న రోడ్లను ఈ నిధులతో తారు రోడ్లుగా మార్చనున్నాయని చెప్పారు. ఈ విషయంగా గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణాలు మంజూరైన రోడ్ల వివరాలను ఎమ్మెల్యే వివరించారు. నిధులు మంజూరైన ఈ 7 రోడ్లలో రెండు రోడ్లు బాలానగర్ మండలంలో ఉండగా మిగిలిన రోడ్లు నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో ఉన్నాయని చెప్పారు.నవాబుపేట మండల పరిధిలో కొల్లూరు ఆర్అండ్ బీ రోడ్డు నుంచి మండల శివార్లలోని దేపల్లి వరకు ఉన్న 5 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.4.15 కోట్లు మంజూరు కాగా, బాలానగర్ మండల పరిధిలోని మోతీఘనపూర్ నుంచి రాయికల్ వరకూ ఉన్న 3 కి.మీ.రోడ్డు నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గంగాధరపల్లి నుంచి రామేశ్వరం దేవాలయం వరకూ ఉన్న 2 కి.మీ.రోడ్డు నిర్మాణానికి రూ.1.55 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. జడ్చర్ల మండలంలోని కిష్టారం నుంచి అంబట్ పూర్ వెళ్లే 2 కి.మీ.రోడ్డుకు రూ.1.55 కోట్లు మంజూరు కాగా రాజాపూర్ మండంలోని మైమస్మకుంట నుంచి కేశ్యా నాయక్ తాండాకు వెళ్లే 1.20కి.మీ.రోడ్డుకు రూ.90 లక్షలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఊర్కొండ మండలంలోని రాచానపల్లి నుంచి మాదారం వెళ్లే 3 కి.మీ.రోడ్డుకు రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గతంలో తాను ప్రజాహిత పాదయాత్ర చేసిన సమయంలో మిడ్జిల్ మంలంలోని సింగందొడ్డి లక్యానాయక్ తాండా రోడ్డు అత్యంత దారుణంగా ఉండటంతో పాదయాత్ర కూడా చేయలేక ఇబ్బంది పడ్డానని, ఆ తరుణంలోనే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చానని గుర్తు చేసారు. తాను ఇచ్చిన మాట ప్రకారంగానే సింగందొడ్డి నుంచి లక్యాతాండా మీదుగా నాయకునితాండా వరకూ ఉన్న 3 కి.మీ.రోడ్డు నిర్మాణానికి రూ.2.45 కోట్లు మంజూరు చేయించానని అనిరుధ్ రెడ్డి వివరించారు. కాగా ఈ 15 కోట్ల రుపాయల నిధులతో నియోజకవర్గంలో 19.20 కి.మీ.రోడ్లు బాగుపడనున్నాయని పేర్కొన్నారు



# మహా ఉద్యమాల పార్టీ బీఎస్పీ

**రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్**

**వారధి న్యూస్, షాద్ నగర్:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మహా ఉద్యమాల పార్టీగా పేరు పొందిందని, పార్టీ నిరంతరం బడుగు, బలహీన వర్గాల హక్కులను కాపాడుతుందని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దొడ్డి శ్రీనివాసులు అన్నారు. ఈ మాటలు ఆయన షాద్ నగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మరియు కార్యకర్తలు దొడ్డి శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తమ అభిప్రాయాలు, సమస్యలను జిల్లా ఇన్చార్జికి తెలియజేశారు. బీఎస్పీ పార్టీ బలోపేతం కోసం ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. దొడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ, బీఎస్పీ పార్టీ మహనీయులచే స్థాపించబడిన ఉద్యమ పార్టీ అని, పార్టీ కష్టపడే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఇతర పార్టీల నుండి కూడా బీఎస్పీ వైపు ఆకర్షణ ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖులు, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు, వారు పార్టీ బలోపేతం కోసం తమ కృషిని కొనసాగించనున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మరియు జిల్లా కార్యదర్శి గుండేటి నర్సింలు, నియోజకవర్గ బివిఎఫ్ కో కన్వీనర్ అంతారం శ్యామ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు తుప్పరి కుమార్, కేశంపేట్ మండల అధ్యక్షులు సొంటి శ్రీనివాస్, కేశంపేట మండల ఉపాధ్యక్షులు అబ్బి జగన్, కొత్తూరు మండల అధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ, చౌదర్ గూడా మండల సీనియర్ నాయకులు చెన్నయ్య, ఫరూక్నగర్ మండల కార్యదర్శి శివగల్లా ఆంజనేయులు, ఫరూక్నగర్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కొండేటి మహేందర్, ఫరూక్ నగర్ మండల సీనియర్ నాయకులు అశోక్, ఎగిరే సుదర్శన్, శరత్, వెల్ జర్ల గ్రామ అధ్యక్షులు మల్లేష్, కమ్మదనం గ్రామ అధ్యక్షులు జై ప్రకాష్,రాజు అజయ్, కృష్ణయ్య , లింగారం లక్ష్మయ్య, ,శ్రీనివాసులు, సుదర్శన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలి

- హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు.
- అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
- అక్టోబర్ 25-26 తేదీల్లో హైదరాబాద్ లో ఎన్ పిఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు
- ఎన్పిఆర్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెర్కోని రాజు

**వారధి న్యూస్, షాద్ నగర్:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా సదస్సు సిఐటియు కార్యాలయంలో ప్రభు స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎన్ పిఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెర్కోని రాజు హాజరై మాట్లాడుతూ... దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని ఆరోపించారు.నిత్యావసర సరకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.జిఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారలు వేసి సంపన్నులకు లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదాని ప్రశ్నించారు. పేదరికం తగ్గిందని చెపుతున్న మోడీ 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణి ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు 2014 వరకు 55 లక్షల కోట్లు అప్పు చేస్తే, మోడీ పరిపాలించిన 10ఏండ్ల కాలంలో 113 లక్షల కోట్ల అప్పు చేశారని, మోడీ పుణ్యాన దేశంలో ప్రతి ఒక్కరి తలపై 1,02,000 రూపాయల అప్పు భారం మోపారని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని ఆరోపణ చేశారు.10 లక్షల ప్రాథమిక ఉప వైద్య కేంద్రాలు ఉండాల్సిన చోట కేవలం లక్ష నలభై ఆరు కేంద్రాలతో అందరికి వైద్యం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ 10 ఏండ్ల కాలంలో కేవలం 7వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని పార్లమెంట్లో ప్రకటించరని అన్నారు.రైల్వేలో ఊడవడం, కడగడం లాంటి పనుల కోసం 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే 1.25 కోట్ల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయాలని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వికలాంగులపై దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ,కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందాని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 5000 లకు పెంచాలని డిమాండ్ చేశారు.ఇప్పటి 2016 ఆర్పిడి చట్టానికి కమిషనర్ ను నియమించలేదు. నేషనల్ ట్రస్ట్ కు చైర్మన్ నియమించలేదు.9 నేషనల్ ఇన్స్టిట్యూట్ ను 4 సంస్థలుగా విలీనం చేయాలనీ నిర్ణయం చేసింది.నేషనల్ ఇన్స్టిట్యూట్స్ లలో కొత్త నియమాలు చేయడం లేదు.కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు చేయాలనీ నిర్ణయం చేస్తే కోర్ట్ తీర్పు తో వెనక్కి తగ్గింది. ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదు. కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదు. రైల్వే లో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది. దేశ వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో మానసిక వికలాంగులకు హోమ్స్ నిర్మించాలని 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టంలో ఉంది కానీ అమలు చేయలేదు.2016 RPWD, 2017 మానసిక వికలాంగుల చట్టం, నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసి వంటి చట్టాలు అమలు పట్ల పర్యవేక్షణ లేదు, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులు, వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఎందుకు అమలు చేయడం లేదు.అక్టోబర్ 2527తేదీల్లో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని 33జిల్లాల నుండి 450మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. ఎన్ పిఆర్ డి రాష్ట్ర కమిటీ సభ్యుడు అశాన్నగారి భుజంగా రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల పెన్షన్ ఎందుకు చెల్లించడం లేదని అన్నారు. పెన్షన్ రాకపోవడం వలన ఆసరా లబ్ది దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెన్షన్ పెంచకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.జిల్లా అధికారులు వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు.సదరం క్యాంపు లో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. వాటిని ఎందుకు పరిష్కారం చేయడం లేదన్నారు. సదరం స్లాట్ సంఖ్య 200 లకు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఏంఎస్ఎంఈ

పాలసీ 2024లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని ప్రశ్నించారు.అనంతారం జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షలుగా బాల్ రెడ్డి అధ్యక్షులుగా ప్రభు స్వామి ఉపాధ్యక్షులుగా పి.భాగ్య లక్ష్మి గోపినాద్ ప్రదాన కార్యదర్శిగా మల్లేపువు నర్సింహ్మ వర్కింగ్ ప్రెసిడేంట్ గా శ్యామ్ సుందర్ రెడ్డి కోశాదికారిగా కే.చేన్నయ్య సహయ్య కార్యదర్శిగా లక్ష్మీ కమిటీ సభ్యులుగా మంగమ్మ నర్సింహ్మలు బాగ్యలక్ష్మి గట్టయ్య చెన్నయ్య కురుమయ్య క్రిష్ణవేణి లక్ష్మీ నాయకులను నియమించి నియామక పత్రాలను రాష్ట్ర కమిటీ సభ్యులు అందజేశారు.




# ఎమ్మెల్సీ ఎన్నికలకు బాధ్యత గా ఓటరుగా నమోదు చేసుకోవాలి..

- పి.ఆర్.టి.యు (టి.ఎస్) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు అనంద్ రావు...

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్,మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు బాధ్యతగా ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పి.ఆర్.టి.యు (టి.ఎస్) జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాలికల హై స్కూల్ ,వీక్లీ బజార్, పురాణిపేట్ పేట్, ధరూర్ కాలనీ, ధరూర్ కేజీబీవీ, గాంధీనగర్ హై స్కూల్, పోర్ట్,కాజీపూర్ హై స్కూల్ పాఠశాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించార. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 2018 నవంబర్ నుండి 2024 నవంబర్ వరకు ఆరు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో బోధించి ఉండాలని వారు తెలిపారు. నవంబర్ ఆరో తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు . ప్రతి ఉపాధ్యాయుడు విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని కరీంనగర్.మెదక్.అదిలాబాద్. నిజామాబాద్ ఉపాధ్యాయ పి.ఆర్.టి.యు టి.ఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2024 డీఎస్సీ ద్వారా నియామకమైన నూతన ఉపాధ్యాయులను పి.ఆర్.టి.ఎస్ లో సభ్యత నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు విద్యాదేవి ,ప్రధాన కార్యదర్శి పద్మ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందన,రజిత జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, షఫీ, ప్రవీణ్, మీర్జా అబ్దుల్లా బేగ్ ల,రాజేష్,బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుండి పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు




**వారధి న్యూస్, మహబూబ్‌నగర్ :** జిల్లాలో అక్టోబర్ 21న జరుపుకునే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా జిల్లాలో అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా, పోలీసులు తమ విధులు, వినియోగించే ఆయుధాలు, సాంకేతికత, ప్రజల రక్షణలో వారి పాత్ర వంటి అంశాలను ఓపెన్ హౌస్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరించనున్నారు. విద్యార్థులు మరియు పోలీస్ అధికారులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించనున్నారు. అలాగే, రక్తదాన శిబిరాలు నిర్వహించి, అమరవీరుల కుటుంబాలను సందర్శించి నివాళులు అర్పించనున్నారు. పోలీసుల సేవలు, సామాజిక సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, మరియు ఇతర అంశాలపై షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైన ఫోటోలు, వీడియోలను బహుమతులతో సత్కరించనున్నారు. అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో "స్మృతి పరేడ్" నిర్వహించి, అమరవీరుల స్మరణలో ఘనంగా నివాళులు అర్పించనున్నారు.

www.varadhinews.com
5
శుక్రవారం, 18.10.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** దేవరకద్ర నియోజకవర్గం : చిన్న చింతకుంట మండలం లోని శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన పరిధిలో బ్రహ్మోత్సవాలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి. విజయేందిర బోయి గ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (GMR) పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. ముఖ్యంగా సెప్టెంబర్ 6 నాడు అలంకారం మరియు సెప్టెంబర్ 8 నాడు ఉద్దాల ఉత్సవం రోజు ప్రజలు లక్షలాదిగా తరలి వస్తారని, దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్ ల వద్ద, పార్కింగ్ వద్ద పటిష్టమైన బారికేడ్ల వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మంచినీటి కొరత లేకుండా చూడాలని, కరెంట్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలని, శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని, మహాలక్ష్మీ ఉచిత బస్సు సౌకర్యం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్కువ బస్సులు నడపాలని, ముఖ్యమైన రహదారులు వెడల్పు చేసి, రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, చైన్ స్నాచింగ్, పిక్ పాకెటర్లను దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ పోలీస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఈవ్ టీజింగ్ దృష్టిలో ఉంచుకొని షీ టీంలు ఏర్పాటు చేయాలని, వీఐపీలకన్న సామాన్య భక్తులకే ప్రాధాన్యమివ్వాలని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే జియంఆర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు పాల్గొన్నారు



## మహనీయ వాల్మీకి కి ఘన నివాళి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జోగులాంబ జోన్ 7 DIG ఎల్ ఎస్ చౌహన్, ఐపీఎస్ అన్నారు. గురువారం రోజున డి ఐ జి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా డి ఐ జి మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనలను ద్వారా మహర్షి వాల్మీకి మారి అధ్బుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్ ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, వర్టికల్ డి.ఎస్.పిసుదర్శన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## మహేబూబ్ సుభాహని దర్గాను దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వారధి న్యూస్, పానుగల్ :** మండల కేంద్రంలోని మహేబూబ్ సుభాహని దర్గాను గురువారం రోజు ఎక్సైజ్ శాఖ,పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ ఉబేదుల్లా కొత్వాల్ దర్శించుకున్నరు. అనంతరం గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువతో సన్మానించారు.ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ బాలపీర్ల దగ్గర మౌలిక వసతుల కల్పనకు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు.అదేవిధంగా మండల కేంద్రంలోని వడ్డెర కులస్తులకు స్మశాన వాటికకు మూడు ఎకరాల ప్రభుత్వ స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవి, రాము యాదవ్, బ్రహ్మయ్య,ముంత భాస్కర్, హనుమంతు, నిరంజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగలకు పెండింగ్లో ఉన్న ఐదు డీఏలు విడుదల చేయాలి

- తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్



**వారధి న్యూస్, వనపర్తి :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఐదు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2022 జూలై నుండి 2024 జూలై వరకు అన్ని ఆరు నెలలకు ఒక్కొక్కసారి ప్రకటించిన మొత్తం 17.29% డీఏ బకాయిగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఉద్యోగులకు ఇచ్చినట్లుగా, రాష్ట్రం కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి డీఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు ఈశ్వర్, రవికుమార్, భగవంతు, కురుమూర్తి, సత్యనారాయణ, పుల్లారెడ్డి, సరిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# విలీన సభను జయప్రదం చేయండి

- ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు పి. అరుణ్ కుమార్




**వారధి న్యూస్, వనపర్తి :** జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం IFTU జిల్లా అధ్యక్షుడు పి. అరుణ్ కుమార్ విలీన సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కార్మిక వర్గంపై పెట్టుబడిదారుల దాడులు తీవ్రమవుతున్న సందర్భంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యంగా మారాలని నిర్ణయించామని తెలిపారు. 14 రాష్ట్రాల్లో ప్రభుత్వం, ప్రైవేటు, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న TUCI కార్మిక సంఘంలో IFTUని విలీనం చేయాలని నిర్ణయించారు.అక్టోబర్ 20న హైదరాబాద్ సుందరయ్య భవన్‌లో జరగనున్న ఈ విలీన సభకు వనపర్తి జిల్లా నుండి వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పి. అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ వల్ల కార్మిక వర్గం తీవ్రంగా ప్రభావితమవుతుందని, కనీస వేతనాలు అందకుండా కష్టాలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే, కేంద్రం 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు కొత్త కార్మిక కోడ్స్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో IFTU జిల్లా కోశాధికారి సి. రాజు, జిపి యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎదుట్ల కురుమయ్య, బోయిన్పల్లి గణేష్, జిల్లా నాయకులు సుబ్బయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, గట్టమ్మ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి పౌర్ణమి ఉత్సవాలు



**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో గురువారం పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం, బోనం సమర్పించడం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం అందించడం జరిగింది. ఉత్సవాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ అధికారిణి మాధురిని సన్మానించిన రాచాల

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన మండ్ల మాధురి ఇటీవల మండల వ్యవసాయ అధికారిణిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ కండక్టర్ మండ్ల తిరుపతయ్య, సరిత దంపతుల కుమార్తె మాధురి వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో (టెక్నికల్)గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సన్మాన కార్యక్రమంలో రాచాల యుగంధర్ మాట్లాడుతూ, మాధురి అతి చిన్న వయసులో గెజిటెడ్ ర్యాంకు ఉద్యోగం సాధించి గ్రామం మరియు కుటుంబానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చిందని, ఆమెను చూసి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. ఆమె రైతులకు నిస్వార్థంగా సేవలు అందించి, వారి అభివృద్ధికై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధురి తల్లి సరిత, నాయకులు గుంటిపల్లి బాలరాం, లక్ష్మణ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు భూమి పూజ

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, వాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా వివేకానంద విగ్రహం పక్కన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు. అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తిలో మహనీయుల విగ్రహాల స్థాపనపై వివాదాలు ఎదురవుతున్న నేపథ్యంలో, వాల్మీకి సోదరులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆయన వెంటనే వివేకానంద చౌరస్తాలో స్థలాన్ని చూపి భూమిపూజ చేయడం హర్షణీయమని అన్నారు.ఈ సందర్భంగా, వనపర్తిలో మరి కొందరు మహనీయుల విగ్రహాలను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అనుచరులు, అన్ని వర్గాల నాయకులు, అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలపై కఠిన చర్యలు

- కలెక్టర్ ఆదేశాలు

**వ్వారధి న్యూస్, వనపర్తి :** జిల్లాలో బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడే వారి పై తప్పనిసరిగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఆదేశించారు. జిల్లా బాలల సంరక్షణ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగవద్దని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాలలో బాల్య వివాహాలకు సంబంధించి జాబితాను తయారు చేసి, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని సూచించారు. "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ) మరియు మండల బాలల పరిరక్షణ కమిటీ (MCPC)"లను ఏర్పాటు చేసి, వాటిని బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ, వీసీపీసీ కమిటీ సమావేశాలను నిర్వహించాలని, వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని అవగాహన కల్పించాలన్నారు. అక్టోబర్ చివరి వారంలో "చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్" సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఆదేశించారు. 18 ఏళ్ల లోపు పిల్లలను పని లో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించబడుతాయని చెప్పారు.నవంబర్ మాసాన్ని అడాప్షన్ నెలగా ప్రకటిస్తూ, పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేందర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ, డీసీపీవో రాంబాబు, డీసీపీయూ సురేందర్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి కేంద్రం సీఏ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారించండి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్‌తో కలిసి మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ సూచనల ప్రకారం, ఎల్.1 లాగిన్‌లో టీపీఎస్ ద్వారా పరిష్కరించిన దరఖాస్తులను ఎల్.2 లాగిన్‌లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు త్వరగా ప్రాసెస్ చేయాలని, ప్రభుత్వ సర్వే నంబర్లలో ఉన్న భూములకు సంబంధించిన దరఖాస్తులను ఆర్ఐలు రిజెక్ట్ చేయాలని, బఫర్ జోన్ లేదా నీటి వనరులకు సమీపంలో ఉన్న భూములపై ఇరిగేషన్ ఏఈలు అనుమతిని నిరాకరించాలని ఆదేశించారు. ఇప్పటికే ఎల్.ఆర్.ఎస్ అప్రూవల్ మెసేజ్ పొందిన ప్రజలు వెంటనే డబ్బు చెల్లించి అనుమతిని పొందితే బిల్డింగ్ అనుమతికి 1.5 రెట్లు తక్కువ ఖర్చు అవుతుందని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, ఆర్ఐలు, వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమ లక్ష్యం

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్



**వారధి న్యూస్, వనపర్తి :** జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం క్రింద చేపట్టిన యూనిట్లను 100% పూర్తి చేయడానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు, మెప్మా అధికారులతో జరిగిన ఈ సమావేశంలో, కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం మహిళల ఆర్థిక అభివృద్ధి అని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద 13 రకాల యూనిట్ల గ్రౌండింగ్‌ను శతవాతం పూర్తి చేయడానికి సంబంధిత బ్యాంకుల సహకారంతో గ్రూప్ మరియు వ్యక్తిగత యూనిట్లను మంజూరు చేయించాలని చెప్పారు. బ్యాంకర్లు జాప్యం లేకుండా రుణాలను విరివిగా అందించాలన్నారు. సమావేశంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ బాలరాజు, వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కాప్రా ప్రెస్ క్లబ్ కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**వారధి న్యూస్, కుషాయిగూడ :** కాప్రా ప్రెస్ క్లబ్ లో గురువారం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులతో కూడిన క్లబ్ లో సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నికల అధికారి మోతె వెంకట్ రెడ్డి ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

**కొత్త కార్యవర్గం**

అధ్యక్షులు: వల్లోజు శ్రీనివాస్
కార్యనిర్వాహక అధ్యక్షులు: బాలబోయిన విజయ్ కుమార్
ప్రధాన కార్యదర్శి: వేముల శంకర్
ఉపాధ్యక్షులు: ఆదిమూలం శ్రీనివాస్, ఎండి అక్బర్, ఏ. నటరాజ్, జి. గోపాల్ గౌడ్
కోశాధికారులు: రుద్రగోని నర్సింగ్ గౌడ్
సంయుక్త కార్యదర్శులు: బసంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సురేష్, ప్రశాంత్
కార్యనిర్వహక కార్యదర్శులు: వెంకట్, రవి కిరణ్, విజయ్, చుక్క రమేష్
ప్రధాన సలహాదారు: మోతె వెంకటరెడ్డి
సలహా దారులు: మెరుగు చంద్రమోహన్, టి. మల్కయ్య, జి. చంద్రమౌళి, జ్యోతిర్మయి చారి, సహదేవ చారి, కేసీ మోహన్, శ్రీనివాసరావు, కడియాల రమేష్ సత్యనారాయణ, శనిగరం అశోక్, సీర శ్రీనివాస్

ఈ సందర్భంగా, మోతె వెంకట్ రెడ్డి జర్నలిస్టు మిత్రులందరినీ జర్నలిజం విలువలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. అందరూ ఐక్యంగా ఉన్నప్పుడు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, జర్నలిస్టుల సంక్షేమం మరియు హక్కుల సాధన కోసం ముందుకు వెళ్లాలని ఆయన చెప్పారు.

## మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

- భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వారధి న్యూస్ ,బీబీనగర్ :** మత్స్యకారుల: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంతో పని చేస్తోందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి గురువారం బీబీనగర్ పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత టీఆరెస్ ప్రభుత్వంలో నాసిరకం చేప పిల్లలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కానీ, ప్రస్తుతం నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీకి ముఖ్య లక్ష్యం అని ఆయన తెలిపారు.

**హైదరాబాద్ అభివృద్ధి:**

అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోతే, ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, మూసీ నది ప్రక్షాళన చేసినా ఆ నగరం ఇంకా వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. మూసీ నది ప్రక్షాళన వల్ల రైతులు మరియు ప్రజలు సుభిక్షంగా ఉంటారని, ప్రతిపక్షాలు రెచ్చగొట్టే మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

**సహకారం కోరుతున్న ఎమ్మెల్యే:**

మూసీ రివర్ బెడ్స్ మీద ఉన్న ఇళ్ల విషయాన్ని ప్రస్తావిస్తూ, బాధితులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని చెప్పారు. "మూసీ నదితో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అందరికీ మేలు జరుగుతుందని" అన్నారు. అందరూ మూసీ ప్రక్షాళనకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, నరేందర్రెడ్డి, ప్రభాకర్ వెంకటేష్ పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## 50 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా
# పుష్ప రాజ్ రూల్!

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2' ది రూల్.. డిసెంబరు 6న ప్రారంభం కానున్న పుష్పరాజ్ రూల్‌కు కౌంట్‌స్టార్ అయ్యింది. మరో50 రోజుల్లో అంటే డిసెంబరు 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఐకాన్‌స్టార్ మాసివ్ లుక్‌తో పుష్పరాజ్‌గా రూల్ చేయడానికి సింహాసనం అధిష్టించిన ఓ పోస్టర్‌ను వదిలారు. అంతేకాదు డిసెంబరు 6న భారతీయ సినిమాలో ఆ రోజు ఓ సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుందని హింట్ ఇచ్చారు మేకర్స్ ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు. మీరు ఎంత ఊహించుకుంటే అంతకు మించి.. అస్సలు తగ్గేదెలే లా చిత్రం వుండబోతుందనే విశ్వాసంతో వున్నారు చిత్ర మేకర్స్. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో.. అద్వితీయమైన నటనతో..ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2'లో మైస్మరైజింగ్ నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీప్రసాద్ అందించిన అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుండి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌హాఫ్ పర్‌ఫెక్ట్ లాక్ అయిన సంగతి తెలిసిందే. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో వుండబోతుంది. ఇక డిసెంబరు 6న అందరూ పుష్ప ది రూల్ దే అని ఎదురుచూస్తున్నారు.



## 20న మెకానిక్ రాకీ ట్రైలర్ లాంచ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించడానికి రెడీగా వున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి SRT ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. మేకర్స్ 'మెకానిక్ రాకీ' ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్‌తో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన మొదటి రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. మనోజ్ కటసాని డీవోపీ గా పనిచేస్తున్నారు. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. మెకానిక్ రాకీ నవంబర్ 22న గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



# వింటర్ స్టైల్‌లో అదరగొట్టిన రష్మిక

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియాలో తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తూ ఉంటుంది. రీసెంట్ గా ఆమె చేసిన ఫోటోషూట్ మరోసారి అందర్నీ ఆకట్టుకుంది. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో Onitsuka Tiger Autumn Winter 2024 కలెక్షన్‌ను ప్రదర్శిస్తూ కొన్ని అద్భుతమైన ఫోటోలను పోస్ట్ చేసింది. ఈ ఫోటోలలో రష్మిక నగర వాతావరణంలో వింటర్ వేర్‌ను సరిగ్గా ప్రదర్శిస్తూ స్టన్నింగ్ లుక్స్ లో కనిపిస్తోంది. ఫోటోషూట్‌లో భాగంగా, రష్మిక టాప్ నాట్ లో జుట్టు సర్దుకుని, చలికాలం ఫ్యాషన్ అవుట్‌ఫిట్స్‌లో దర్శనమిచ్చింది. ఒక ఫోటోలో బ్లాక్ జాకెట్ ధరించి, ఆకర్షణీయమైన పోజ్ లో నిలబడిన రష్మిక ఆ లుక్‌కి మరో సొగసును తీసుకొచ్చింది. మరో ఫోటోలో ఆమె పర్ఫెక్ట్ టోన్ మేకప్‌తో సహజత్వం కనబరిచింది. రష్మిక తన ఫ్యాషన్ సెన్స్‌తో మామూలుగా ఉండదు అని మరోసారి ప్రూవ్ చేసింది. రష్మిక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె చేతి నిండా పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. బాలీవుడ్‌లో విక్కీ కౌశల్ సరసన 'చావా' సినిమాలో నటిస్తోంది. అదే విధంగా, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' అనే సినిమాతో బిజీగా ఉంది. వీటితో పాటు 'గర్ల్‌ఫ్రెండ్' మూవీలో దీక్షిత్ శెట్టితో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఇవి కాకుండా, టాలీవుడ్‌లో అద్భుతమైన విజయం సాధించిన 'పుష్ప' సీక్వెల్ 'పుష్ప 2' లో శ్రీవల్లిగా రష్మిక మరోసారి అలరించనుంది. రష్మిక కెరీర్‌లో మొదటగా కన్నడ సినిమాలతో నటన మొదలుపెట్టినా, తెలుగులో ఆమెకు వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు. 'గీత గోవిందం,' 'సరిలేరు నీకెవ్వరు' వంటి సినిమాలతో ఆమె టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారింది. ఇప్పుడు నార్త్ ఇండియా వరకు తన సత్తా చాటుకుంటూ పాన్ ఇండియా స్టార్‌గా ఎదుగుతోంది. రష్మిక అందం, అభినయం మాత్రమే కాదు, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా ప్రతిసారీ హైలైట్ అవుతూ ఉంటుంది.